క్లుప్తంగా

పెరటి కోళ్ల పెంపకం లాభదాయకం



కోడిపిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కరుణాకర్, తదితరులు

చేర్యాల(సిద్దిపేట): గ్రామీణ ప్రాంతాల్లో పెరటి కోళ్ల పెంపకం ఎంతో లాభదాయకమని, కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీ యూనిట్లు అందిస్తుందని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండల పశువైద్యశాల ఆవరణలో మండల పశు వైద్యుడు డాక్టర్ విజయసారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 28 పెరటి కోళ్ల యూనిట్లకు సంబంధించిన 700 కోడిపిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తారిక్అన్వర్, ఎల్ఎస్ఏ సిద్దయ్య, గోపాలమిత్ర మురళీ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ కరుణాకర్, తదితరులు

చేర్యాల(సిద్దిపేట): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.13లక్షల వ్యయంతో చేపడుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొండపాక భిక్షపతి, ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్‌తో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, బీఆర్ఎస్ అధ్యక్షుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతీ మొక్కను కాపాడాలి

బెజ్జంకి(సిద్దిపేట): నర్సరీల్లో పెంచుతున్న ప్రతీ మొక్కను కాపాడాలని డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్ సూచించారు. మండలంలోని గాగిళ్లాపూర్‌లో శుక్రవారం నర్సరీతో పాటు కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎంతో ఉపయోకరంగా ఉండే కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులుకు కలగకుండా చూడాలన్నారు. ఎండలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి రోజు మొక్కలకు నీరు పట్టించేలా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ ప్రజలకు అవసరమయ్యే మొక్కలకు మన నర్సరీలోనే పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మల్లేశం, ఉపసర్పంచ్ తిరుమల, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

తొగుట(దుబ్బాక): మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి నుంచి సిద్దిపేట మండలం తడ్కపల్లి వరకు రోడ్డు మరమ్మతులు ప్రారంభమయ్యాయి. సుమారు 12 కిలోమీటర్ల దూరం రోడ్డు భారీ వాహనాల మూలంగా పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ప్రభుత్వం రూ 2.42 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఎల్లారెడ్డిపేట, పెద్దమాసాన్‌పలి, బందారుపల్లి మీదుగా తడ్కపల్లి వరకు బీటీరోడ్డుకు మరమ్మతులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు, తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం మాట్లాడుతూ.. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాలసర్ప దోశ నివారణ పూజ

కొండపాక(గజ్వేల్): లోక కల్యాణం కోసం కాలసర్ప దోశ, రాహు కేతు నివారణ పూజలను నిర్వహిస్తున్నామని క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ అన్నారు. మండల పరిధిలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రం ఆవరణలో నూతనంగా ప్రతిష్ఠించినసుబ్రమణ్యస్వామి సన్నిధిలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో కాలసర్ప దోశ, రాహు కేతు నివారణ పూజను నిర్వహించారు. ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణలతో పూజలు సాగాయి. అనంతరం అన్నదాన వితరణ చేశారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



బోనాల ఊరేగింపులో భక్తులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల ఆటపాటలు, శివశత్తుల శిగాలతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు ఆలయానికి చేరుకుంది. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఒడి బియ్యం పోశారు.

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

మద్దూరు(హుస్నాబాద్): ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిస్తుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రేబర్తి గ్రామంలో సీతారామ, భక్తాంజనేయ, ముత్యాలమ్మ, పోచమ్మల విగ్రహ ప్రతిష్ఠోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, ఆలయ నిర్వాహకులు మంత్రి, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. గ్రామంలో అధ్మాతిక శోభ వెల్లివిరిసేలా ఆలయాలను నిర్మించడం ఒకేసారి అన్ని దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించడం శుభపరిణామం అన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో కరువు కాటకాలతో ఇబ్బందులు పడ్డ తెలంగాణ ప్రాంతం, నేడు స్వరాష్ట్రంలో ధాన్యాగారంగా మారిందన్నారు. గతంలో కరెంట్ కటకటాలతో రైతు ఆత్మహత్యలు కొనసాగేవన్నారు. ప్రస్తుతం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతులకు అందిస్తున్నామని దీంతో వ్యవసాయం పండగల మారిందన్నారు. రైతులు ఇబ్బందులు పడ్డకుండా రైతుబంధు, రైతుబీమా అందిస్తున్నామన్నారు. గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలను నిర్మించి వైద్యుడిని కేటాయించనున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామస్తులు కోరిన విధంగా ప్రభుత్వ కళాశాల ఏర్పాటును ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ ప్రపంచ వాసవి మహపీఠాదీశ్వరులు మంత్రి హరీశ్‌రావును ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సాయిలు, రవీందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డును త్వరలోనే పూర్తి చేస్తాం

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట-హైదరాబాద్ రహదారిపై పొన్నాల జంక్షన్ వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ రహదారి అందుబాటులోకి రావడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయని మంత్రి హరీశ్‌రావు అన్నారు. పొన్నాల జంక్షన్ వద్ద చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్-సిద్దిపేట-కరీంనగర్ వెళ్లే ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతుండేవని, వాటిని నివారించేందుకు ఫ్లైఓవర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే వారు ఎలాంటి అంతరాయం లేకుండా నేరుగా వెళ్లే అవకాశం కలిగిందన్నారు. పాత సర్వీస్ రోడ్డును సిద్దిపేట పట్టణంలోకి వచ్చే వాహనాలు, ప్రయాణికులు వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి హరీశ్‌రావు బుల్లెట్ బండి ఎక్కి ఫ్లైఓవర్‌పై ప్రయాణించారు. సిద్దిపేట నుంచి కరీంనగర్ వైపు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్డును త్వరలోనే నిర్మించి అందుబాటులోకి తెస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, పొన్నాల సర్పంచ్ రేణుక, ఎంపీటీసీ మమత, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ వనిత

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నకోడూరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు పనుల కోసం కూలీలు వెళ్లేవారని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులకు అనేక సౌకర్యాలు కల్పించడంతో ప్రస్తుతం ఇతర ప్రాంతాల నుంచి కూలీలు ఇక్కడికి వలస వస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు, ఎరువుల సబ్సిడీ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. సమావేశంలో డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న విద్యాసాగర్

నంగునూరు(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, ఉడుత మల్లేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు. ప్రజాగోస-బరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజగోపాల్‌పేట, పాలమాకుల, బద్దిపడగ గ్రామాల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రకటించిన రుణమాఫీ, దళితబంధు, డబుల్ బెడ్రూం ఇండ్లు, నిరుద్యోగ బృతి పథకాల ఎందుకు అమలు చేయడం లేదో ప్రశ్నించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమారస్వామి, యాదమల్లు, తిరుపతిరావు, నారాయణ, సత్యం, రమేశ్, నర్సింలుతదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): తొమ్మిది సంవత్సరాల నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగు సురేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి సనాది కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు కార్నర్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తుంగలో తొక్కారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దండ్యాల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడుగం కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కూరెళ్ల రాజుగౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేశ్‌గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్‌కుమార్, మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను నీరుగార్చుతున్న ప్రభుత్వం

కొండపాక(గజ్వేల్): అమరుల ఆశయాలను ప్రభుత్వం నీరుగార్చుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేశ్‌గౌడ్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కుటుంబ పాలనను సాగిస్తోందన్నారు. గ్రామాభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా కాజేసి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చేలా పని చేద్దామని కోరారు. కార్యక్రమంలో నాయకులు రోశయ్య, సత్తయ్య, ఆంజనేయులు, దాసరి స్వామి, గంగయ్య, లింగం, కుమారస్వామి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుగుణ

కొండపాక(గజ్వేల్): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన నిధులతో సీసీరోడ్డు పనులను శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, సర్పంచ్ బడేకోలు లావణ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారిశుద్ధ్య లోపం ఏర్పడకుండా సీసీరోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు చేపట్టిందన్నారు. పనులు పారదర్శకంగా జరిగేలా కాంట్రాక్టర్ చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాలిగామ నర్సింగరావు, నాయకులు కిరణ్‌గౌడ్, ఐలయ్య, వడ్ల గాలయ్య, మైలారం శ్రీనివాస్, ఎగుర్ల తిరుపతి, బాల్‌నర్సయ్య, దండుగుల లక్ష్మణ్, ఆకుల ప్రదీప్, ఎల్లయ్య, తాళ్ళపల్లి కిష్టయ్య, గౌరయ్య, సాయిబాబ, నర్సయ్య పీఆర్ఏఈ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ఎక్కువ నిధులు మంజూరు చేస్తుందని, సర్పంచ్‌లు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి పల్లెలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం వంగరామయ్యపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతీ పల్లెలో మౌలిక వసతులు కల్పనకు సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

దుబ్బాక: విద్యుత్ ఉద్యోగులకు 2022 పీఆర్సీని వెంటనే ప్రకటించాలని టీఎస్పీఈజేఏసీ జిల్లా నాయకులు రామగౌని రవికుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్సీ, ఆర్టిసన్‌కు కన్వర్షన్ ఇవ్వాలని కోరుతూ దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సెక్షన్ కార్యాలయం ఎదుట శుక్రవారం నల్లబ్యాడ్జీల ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ లక్ష్మణ్, విద్యుత్ ఉద్యోగులు ఎల్లయ్య, కిష్టయ్య, రాజేశం, మహిపాల్‌రెడ్డి, రాకేశ్, సురేష్, తదితరులున్నారు.

విద్యార్థుల విహారయాత్ర



గుట్టపై సహపంక్తి భోజనాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం విహారయాత్రకు వెళ్లారు. చంద్లాపూర్ శివారులోని రంగనాయకస్వామి గుట్ట, రంగనాయకస్వామి రిజర్వాయర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో హెచ్ఎం అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బల్వంతాపూర్ చేరుకున్న మల్లన్నసాగర్ నీళ్లు

దుబ్బాకరూరల్: యాసంగి సీజన్‌లో వరి పంటలు ఎండి పోకుండా సాగయ్యేందుకు ఇటీవల మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలు మల్లన్నసాగర్ నీళ్లను విడుదల చేశారు. మండలంలోని అప్పనపల్లి, హసన్‌మీరాపూర్ గ్రామాల నుంచి కాల్వల ద్వారా బల్వంతాపూర్ గ్రామానికి చేరుకున్నాయి. ఎండలకు పంటలు ఎండిపోతాయనే బాధతో ఉన్న రైతులకు కాల్వల ద్వారా నీరు రావడంతో సంతోషపడుతున్నారు.

ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, తదితరులు

గజ్వేల్: గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలోగల లక్ష్మాపూర్‌లో గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, పోచమ్మ, మైసమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొల్చెల్మె స్వామి, గ్రామపెద్దల ఆధ్వర్యంలో రెండురోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనంతో పాటు వివిధ పూజా కార్యక్రమాలతో పాటు డప్పు చప్పుళ్ల మధ్య గ్రామదేవతల విగ్రహాల ఊరేగింపు వైభవంగా జరిగింది. విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం కుంభాభిషేకం, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలను చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

హామీలను విస్మరించిన ఎమ్మెల్యే

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాటలే తప్పా చేతల్లో ఏమీ లేదని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని ధర్మారంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, సర్పంచ్ గూళ్ళ పుష్పబాగులు, ఎంపీటీసీ చెప్యాల శ్రీనివాస్, నాయకులు మైసయ్య, దుర్గారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

మా పొలాలకు నీళ్లు ఇవ్వండి

దుబ్బాక: మల్లన్నసాగర్ నుంచి కాల్వ ద్వారా వచ్చే నీటిని దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామ పంట పొలాలకు విడుదల చేయాలని గ్రామ రైతులు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని కోరారు. శుక్రవారం సూరంపల్లి బ్రిడ్జి వద్ద ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి నీటి సమస్యను తీర్చాలని విన్నవించుకున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఇంటర్వ్యూలు వాయిదా**

తొగుట(దుబ్బాక): ఈ నెల 25న నిర్వహించాల్సిన మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఇంటర్వ్యూలు అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్యాంక్ అధికారులను సంప్రదించి ఇంటర్వ్యూలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

◆ **ఆలయ ఉత్సవాలకు ఆహ్వానం**

దుబ్బాక: దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం మల్లికార్జునస్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలకు హాజరుకావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డికి శుక్రవారం యాదవ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, నర్సయ్య, రాములు, యాదగిరి ఉన్నారు.

◆ **క్రీడలు మానసికోల్లాసానికి దోహదం**

బెజ్జంకి(సిద్దిపేట): క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తామని రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ ఓంటేల సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేవక్కపల్లిలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమకృష్ణారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గెలుపోటములు ఆటలో సహజమన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, నిర్వాహకులు అశోక్, సతీష్‌రెడ్డి, రాజు, అన్వా, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎస్ఎస్‌యూఐ కార్యవర్గం ఎన్నిక**

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎస్ఎస్‌యూఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఇన్‌చార్జి కుంచెం రవి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎం. నరేశ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ షారూక్, ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, సహాయ కార్యదర్శులుగా భార్గవి, రేఖ, కమిటీ సభ్యులుగా నర్సింగరావు, ఎస్ శ్రావ్య, కార్తిక్, అరవింద్, మీన, శ్రీకర్, పవన్, రాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా దృక్పథాలు అలవడేలా ఎస్ఎస్‌యూఐ తయారు చేస్తుందన్నారు. ఎస్ఎస్‌యూఐ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

◆ **నేడు మంత్రి హరీశ్‌రావు పర్యటన**

హుస్నాబాద్: హుస్నాబాద్, కోహెడ మండలాల్లో శనివారం మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌లు పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.

◆ **కేంద్రం నిబంధనను ఉపసంహరించుకోవాలి**

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతిలో చేరే విద్యార్థుల వయస్సు ఆరు ఏళ్లు ఉండాలన్న నిబంధనను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేర్యాల మండల శాఖ డిమాండ్ చేసింది. శుక్రవారం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతిలో చేరేందుకు 6 ఏళ్లు నిండి ఉండాలని రాష్ట్రాలకు కేంద్రం రాసిన లేఖ ప్రకారం రాష్ట్రాలు అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయి ప్రైవేట్ పాఠశాలల్లో చేరే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి నిబంధనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

◆ **గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి కృషి**

కొండపాక(గజ్వేల్): గొల్లకురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పశువైద్యాధికారి మోహన్‌లాల్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో జూనియర్ వెటర్నరీ అధికారి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో గొర్రె మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ స్వప్న, సిబ్బంది యాదగిరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **కొమురవెల్లి నాయబ్ తహసీల్దార్ బదిలీ**

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్ సంజీవ్‌కుమార్ దుబ్బాక తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయినట్లు తహసీల్దార్ లక్ష్మీనారాయణ శుక్రవారం తెలిపారు. సంజీవ్ స్థానంలో శ్రీనివాస్ బదిలీపై విధుల్లో చేరనున్నట్లు పేర్కొన్నారు.

అంబులెన్సు మంజూరు చేయాలి



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న రవీందర్

కొండపాక(గజ్వేల్): నూతనంగా ఏర్పడిన కుకునూరుపల్లి పీహెచ్‌సీకి 108 అంబులెన్సు సర్వీసును మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలో 108 అంబులెన్స్ సర్వీస్ ఉందని, నూతనంగా కుకునూరుపల్లి మండలం ఏర్పడటంతో మరిన్నీ గ్రామాలు ఎక్కువయ్యాయన్నారు. రాజీవ్ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతుండటంతో దగ్గరలో ఉన్న కుకునూరుపల్లి పీహెచ్‌సీకి క్షతగాత్రులను చేరవేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని 108 అంబులెన్స్ సర్వీస్ సేవల కోసం అంబులెన్సను మంజూరు చేయాలని రవీందర్ విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి హరీశ్‌రావు అంబులెన్స్ సర్వీస్ సేవలు త్వరలో అందుబాటులోకి వచ్చేలా చూస్తామంటూ హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ ఇళ్లను కేటాయించాలి

గజ్వేల్‌రూరల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులతో పాటు అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్రూంలను కేటాయించాలని మాలమహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న కార్మికులంతా నిరుపేద దళితులేనన్నారు. కార్మికులు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములవుతూ ముందుంటారని తెలిపారు. అధికశాతం పట్టణంలోని పాతబస్తీలో గల ఎస్సీ కాలనీ వాసులే పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని, వీరిపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు. ఇప్పటినా స్పందించి మున్సిపల్‌లోని పారిశుద్ధ్య కార్మికులతో పాటు అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ ఇళ్లు కేటాయించేలా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నామని, లేనిపక్షంలో అర్హులైన లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి



సిద్దిపేటజోన్: శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి

సిద్దిపేటజోన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పరీక్షలు నిర్దేశించిన లక్ష్యం దిశగా సాగాలని, సిబ్బంది, వైద్యులు పూర్తిస్థాయిలో చివరి వ్యక్తి వరకు పరీక్షలు చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం 5వ వార్డులో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రోజువారీగా చేస్తున్న పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ, ఇతర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట కౌన్సిలర్ వినోద్‌గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మర్కూక్(గజ్వేల్): గ్రామాల్లో అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని డీఎల్‌పీఓ వేదవతి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లిలో సర్పంచ్ గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీటీసీ ధనలక్ష్మికృష్ణ, ఎంపీఓ రాజలింగం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని చిలాపూర్ పల్లెలో కంటి వెలుగు శిబిరాన్ని బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవితతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాము, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, ఎంపీఓ విష్ణు, సర్పంచ్ మమత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. విద్యార్థులను హెచ్ఎం వెంకటనర్సారెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమౌళి, దయానందరాజు, రజినీకాంత్, శ్రీశైలం, యాస్మిన్ బేగం, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ అభినందించారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని పోసాన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, దాత సోమరమేశ్ పాల్గొన్నారు.



పోసాన్‌పల్లి పాఠశాలలో..



వెంకటాపూర్ పాఠశాలలో..